# రోటరీ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచితంగా 10 కుట్టు మిషన్లు పంపిణీ



**చీరాల, డిసెంబర్ 21,పెన్ పవర్**

రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, నిరంతరం నిర్వ హిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా, రోటరీ సామాజిక భ వనం నందు, రోటరీ క్లబ్ ఆఫ్ బంజారాహిల్స్, బీజీఆర్ మైన్స్ ఇన్ ఫ్రా లిమిటెడ్ సంయుక్త స హకారంతో, పేద మహిళలకు ఉచితంగా 10 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షు లు చందలూరి బాల వెంకటేశ్వ రరావు, నక్కల సురేష్ బాబు, పోలుదాసు రామకృష్ణ, వలివే టి మురళీకృష్ణ, జి.వై. ప్రసాద్, మామిడాల శ్రీనివాసరావు, దో గుపర్తి వెంకట సురేష్, గుర్రం రాఘవరావు, చీరాల కృష్ణమూ ర్తి, బి.హేమంత్ కుమార్, డా. బాబూరావు, పుల్లయ్యనాయు డు, శంకరరెడ్డి తదితర రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.


పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేసింది - ప్రత్తిపాటి










**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 21:**

కష్టకాలంలో పార్టీకి అండగా వున్న ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి ,శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేశారు. నరసరావు పేట పట్టణంలోని, భువన చంద్ర టౌన్ హాల్ నందు పల్నాడు, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల పరిధిలోని నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా ఎన్నికైన పులుకూరి కాంతారావు ,వైస్ చైర్మన్ చక్రపాణి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ మంత్రి, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు, ఎంఎల్ఏ లు యరపతినేని శ్రీనివాసరావు, సిహెచ్.అరవింద బాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎం.ఎల్.సి జంగా కృష్ణమూర్తి , మాజీ ఎంఎల్ఏ మక్కెన మల్లికార్జునరావు లతో కలిసి చైర్మన్, వైస్ చైర్మన్ లకు అభినందనలు తెలిపి, వారిని సత్కరించటం జరిగింది. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ, గత అయిదేళ్ల వైసీపీ హయంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు మసకబారిపోయిందని, ఎక్కడా రిపేర్లు చేయటం కానీ, సిల్ట్ తీయటం కానీ జరగలేదని వారు తెలిపారు. సాగర్ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందక రైతులు ఎంతో నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్నికైన డిసి లందరూ ఐకమత్యంగా కలిసి చివరి ఎకరా వరకూ నీరు అందించే విధంగా పనిచేస్తే,ముఖ్యమంత్రి చంద్రబాబు తో మాట్లాడి తుడికాడు తీయటానికి, రిపేర్లకు, డ్రెయిన్ లకు కావలసిన నిధులు సమకూర్చేలా తాము కృషి చేస్తామన్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలో వున్న పంటపొలాలకు వర్షాభావ పరిస్థితుల్లో కూడా నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రత్తిపాటి ఈ సందర్భంగా రైతులకు భరోసా ఇచ్చారు.పల్నాడు జిల్లాలో వైసిపి ప్రభుత్వంలో రాక్షస పాలన సాగించినా, ప్రజలు ఏ మాత్రం భయపడకుండా,ధైర్యంగా నిలబడి పార్టీకి అండగా వున్న ప్రతి కార్యకర్తకు,కూటమి ప్రభుత్వం ద్వారా, ముఖ్యమంత్రి తో మాట్లాడి తగిన గుర్తింపు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# నేటి ఉచిత చెవి, ముక్కు, గొం తు ఆపరేషన్ల వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు

**చీరాల, డిసెంబర్ 21, పెన్ పవర్:**



చీరాల శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ లో, ఈనెల 22వ తేదీ ఆదివారం నిర్వహి స్తున్న, ఉచిత చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్ల వైద్య శిబి రాన్ని సద్వినియోగం చేసుకో వాలని, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు కోరారు.తెల్ల కార్డు ఉన్నవారికి ఉచితంగా ఈ ఎన్ టి ఆపరేష న్లు చేయబడునని, వైద్య శిబి రంలో ప్రముఖ ఈఎన్ టి స్పెష లిస్ట్ డాక్టర్ సందీప్ వేము పా ల్గొని, వైద్య సేవలు అందిస్తా రన్నారు. ముక్కు చెవి గొంతు సమస్యలతో బాధపడేవారు, వైద్య శిబిరాన్ని వినియోగిం చుకోవాలని, ఈ ఎన్ టి స్పెష లిస్ట్ డాక్టర్ సందీప్, ప్రతి ఆది వారం శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ లో, అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉచిత చెవి, ము క్కు, గొంతు ఆపరేషన్ల వైద్య శిబిర వివరాలకు,789789 0737 నంబర్లో సంప్రదించాలని కోరారు.

# చీరాల సెయింట్ ఆన్స్ స్కూల్లో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు




**చీరాల, డిసెంబర్ 21, పెన్ పవర్**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని, చీరాల మరియమ్మపేటలోని, సెయిం ట్ ఆన్స్ స్కూల్లో, సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాలను సుందరంగా అలంకరించారు. క్రీస్తు జననం తెలిపే విధంగా, చక్కని ప్రతి మలు ఏర్పాటుచేసి, లైటింగ్తో అలంకరించారు. కార్యక్రమం లో ముఖ్య అతిథిగా, బాపట్ల అర్బన్ డెవలప్ మెంట్ ఆథా రిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు పాల్గొని, విద్యార్థులను ద్దేశించి మాట్లాడారు. చిన్నా రులు దేవుని స్వరూపులని, చక్కగా చదువుకుని, తల్లి దండ్రులు, చదువు నేర్పిన గురువులు గర్వపడేలా, ఉన్నత స్థానాలను అధిరో హించాలన్నారు. క్రమ శిక్షణకు మారుపేరుగా సెయింట్ ఆన్స్ స్కూల్ అని, ఆయన స్కూల్ యాజమాన్యాన్ని అభినందిం చారు. అనంతరం స్కూలు వి ద్యార్థినీ, విద్యార్థులు రంగురం గుల వస్త్రధారణలతో, ప్రదర్శిం చిన నృత్యాలు, క్రీస్తు జననం నాటికలు ఆహుతులను అల రించాయి. ముందుగా ఎన్సీసీ విద్యార్థులు పరేడ్ నిర్వహించా రు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సి పాల్ సిస్టర్ జీనా జేవియర్, కరస్పాండెంట్ సిస్టర్ ఎల్లా ట్రెసా, స్కూలు పూర్వ విద్యా ర్థులు, అధ్యాపక, అధ్యాపకే తర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రు లు పాల్గొన్నారు.

# హెచ్ ఐవి, ఏఆర్టి మందుల గురించి, అవగాహన సదస్సు

**చీరాల, డిసెంబర్ 21,పెన్ పవర్**

షాడోస్ సంస్థ, స్ఫూర్తి క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో, హెచ్ ఐవి, ఏఆర్టి మందుల గురించి, అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో డాక్టర్ డేవిడ్ సన్ సాల్మన్ మాట్లాడుతూ, ఏఆర్టి మందులను క్రమం తప్పకుం డా వేసుకోవాలని, అలా వాడ టం వలన, అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని తెలియ జేశారు. ఏవైనా ఇతర ఆరోగ్య సమస్యలు వస్తే, హాస్పిటల్ కి వచ్చి చూయించుకోవాలని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని తెలియజేశారు. షాడోస్ రాజా సాల్మన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పోషక విలువలు ఉ న్న ఆహారాన్ని తీసుకోవాలని, తద్వారా రక్తహీనత కలగకుం డా ఉంటుందని, అలాగే మం దులు వాడే వాళ్ళందరూ, మం చి ఆహారం తీసుకోవాలని తెలి యజేశారు.షాడోస్ సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి మాట్లాడు తూ, స్ఫూర్తి క్లబ్ వారి సహకా రంతో, ఈ కార్యక్రమం జరుగు తుందని, దీని ద్వారా సి ఎల్ హెచ్ ఏ లకు, పోషకాహా రం అందుతుందని, దీనిని స్ఫూర్తి గా తీసుకొని, ఇంకా అనేకమం ది సహాయం అందించాలని కోరారు. ఈ సందర్భంగా 30 మంది సి ఎల్ హెచ్ ఏ లకు, పోషక విలువలు గల ఆహారం పుస్తకాలు, నూతన దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో కేర్ టేకర్స్ ప్రభుదాసు, భాగ్య లక్ష్మి, శంకరి, అలేఖ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# అత్యంత ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

### వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ నా యకత్వంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు

**చీరాల, డిసెంబర్ 21, పెన్ పవర్**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆదేశానుసారం, వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడు కలను, అత్యంత ఘనంగా నిర్వహించారు. చీరాల గడి యార స్తంభం సెంటర్లోని, వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంకు పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి, అనంతరం జగన్ జన్మదిన వేడుకల సందర్భంగా భారీ కేక్ ను కట్ చేశారు. కేక్ తో పాటు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం చీరాల గవర్నమెంట్ హాస్పటల్ లో, రోగులకు పండ్లు పంపిణీ చేశారు.పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఆంధ్రా బిజెపి ,బాబు,జగన్, పవన్‌లు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని గౌరవిస్తారా?

# లేక అమిత్ షా అడుగుజాడల్లో నడుస్తారా?

### కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ సూటి ప్రశ్న

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 21:**

భారత రాజ్యాంగ నిర్మాత, దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చేర్చిన అజరామరుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని గౌరవిస్తారో లేక అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా రాజ్యాంగ నిర్మాతను అవమానించిన జాతీయ హోంశాఖామంత్రి అమిత్ షా అడుగుజాడల్లో నడుస్తారో తేల్చి చెప్పాలని ఆంధ్రా బిజెపి నాయకులైన బాబు, జగన్, పవన్ లను చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎం రాధాకృష్ణ సూటిగా ప్రశ్నించారు. ఈ నెల 17వ తేదీన దేశ అత్యున్నత శాసన నిర్మాణ వేదికైన లోక్ సభలో దేశ అత్యున్నత కార్యనిర్వాహక వర్గ కీలక నేతైన జాతీయ హోంశాఖామంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలతో అ గౌరవ పరిచినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిలు ఖండించక పోవడం, మౌనం వహించడం దురదృష్టకరం అని రాధాకృష్ణ అన్నారు. ఈ సంఘటన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద చంద్రబాబు పవన్ కళ్యాణ్ జగన్మోహన్ రెడ్డి లకు ఏ పాటి గౌరవం ఉన్నదో తెలియజేస్తుందని అన్నారు . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత శాసనసభ్యుడు జగన్మోహన్ రెడ్డి తో సహా ఈ దేశంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు, మంత్రులు ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు ఏ రాజ్యాంగం మీద అయితే ప్రమాణం చేసి పదవి బాధ్యతలు స్వీకరిస్తారో ఆ రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశ,దశ చూపించినటువంటి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానిస్తే ఖండించ కుండా ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీల నేతలను ప్రశ్నించారు. అంబేద్కర్ వాదులు ఒకవైపు అమిత్ షాను బలపరిచే మతోన్మాదులు మరోవైపు ఒకరి మీద ఒకరు పోరాడు కుంటుంటే గోడమీద పిల్లుల్లా వ్యవహరించడం సబబేనా అని రాష్ట్ర భాజపా నాయకులను ప్రశ్నించారు. మన రాష్ట్రంలో మీ మద్దతుతో మీరు వేసిన ఓట్లతో అధికారం అనుభవిస్తున్న మూడు ప్రాంతీయ పార్టీల నేతలు మహా నాయకులైన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి విధానాలను ఖండించక పోవడమే కాదు మౌనం వహించడం కూడా అమిత్ షా వ్యాఖ్యలను బలపరచడమే అవుతుందని రాధాకృష్ణ అన్నారు. రాజ్యాంగ రక్షణ, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అంకిత భావంతో పనిచేస్తుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాల బాటలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుంటే అమిత్ షా అడుగుజాడల్లో బాబు జగన్ పవన్ లు ప్రయాణిస్తున్న విధానాన్ని ప్రజలు గమనించి తెలుగుదేశం జనసేన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని రాధాకృష్ణ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# క్రీస్తు మార్గం ఆచరణీయం

### చీరాల ఎమ్మెల్యే కొండయ్య

**చీరాల, డిసెంబర్ 21,పెన్ పవర్**

క్రీస్తు మార్గం ఆచరణీ యమని, చీరాల ఎమ్మెల్యే మ ద్దులూరి మాలకొండయ్య (ఎం. ఎం.కొండయ్య)అన్నారు.చీరాల మున్సిపల్ సిబ్బంది ఆధ్వ ర్యంలో, అంబేద్కర్ భవన్ లో సెమీక్రిస్మస్ వేడుకలను,అత్యం త ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, గౌరవ అతిథిగా మున్సిపల్ క మిషనర్ రషీద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండ య్య మాట్లాడుతూ, క్రీస్తు మా ర్గం అనుసరణీయమని, ప్రతి ఒక్కరూ జాలి, దయ, ప్రేమ కలిగి ఉండాలని, క్రీస్తు మార్గం లోని ప్రశాంతతను కొనియాడా రు.ఎమ్మెల్యే కొండయ్యకు ఘన సన్మానం చేశారు. క్రిస్మస్ కేక్ కటింగ్, క్యాండిల్ సర్వీస్ చేసి, క్రైస్తవ గీతాలను ఆల పించా రు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బం ది, తెలుగుదేశం, బిజెపి, జన సేన పార్టీల కూటమి నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బి.ఎల్.సి స్కీం కింద మొత్తం 300 ఇళ్ళు మంజూరు

### సొంత స్థలం ఉండి గృహ నిర్మాణ సంస్థ నుండి గృహనిర్మాణం మంజూరు కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చు

### ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 21**

స్థానిక బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కి హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ సొంత స్థలం ఉండి గృహ నిర్మాణ సంస్థ నుండి గృహనిర్మాణం మంజూరు కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు సంబంధించి సొంత స్థలం ఉండి గృహము నిర్మాణం చేసుకోవాలి అనుకున్న వారికి బి.ఎల్.సి స్కీం కింద మొత్తం 300 ఇళ్ళు మంజూరు చేయగా ఒక్కొక్క ఇంటికి 2.5 లక్షల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం లోనే పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతుందని బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని సొంత స్థలం కలిగి వున్న లబ్ధిదారులు దరఖాస్తు చేసూకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి హౌసింగ్ వై.వెంకటేశ్వర్లు , డి.ఈ హౌసింగ్ బాపట్ల కట్టా శ్రీనివాస్ , ఎ.ఈ హౌసింగ్ బాపట్ల జి.వి. ఎస్ ప్రసాదరావు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ క్రీడలను ప్రోత్సహిస్తుంది

### జనసేన నాయకుడు నవ్వబోతు తేజ...



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 21**

క్రీడలతో యువకులకు మానసిక ఉల్లాసంతో పాటు మెదడు ఎంతో చురుకుగా పనిచేస్తుందని బాపట్ల జనసేన పార్టీ నాయకుడు నవ్వబోతు తేజ అన్నారు. బాపట్ల మండల పరిధిలోని అడవి పంచాయతీ, కృపా నగర్ గ్రామంలో యువకులకు క్రికెట్ కిట్లను బాపట్ల జనసేన పార్టీ నాయకులు నవ్వబోతు తేజ, ఆరమళ్ళ సుజిత్ అందజేశారు. కృపా నగర్ గ్రామంలోని యువకులు క్రికెట్ కిట్లను తమకు కావాలి అని జనసేన నాయకుడు నవ్వబోతు తేజను కోరగా వెంటనే ఆయన స్పందించి యువకులకు క్రికెట్ కిట్లను అందించడం ఎంతో గర్వించదగ్గ విషయమని కృపా నగర్ యువకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ యువకులకు చదువుతోపాటు క్రీడలపై కూడా ఆసక్తి ఉండటం ఎంతో విశేషంగా చెప్పకువచ్చని ఆయన సూచించారు. యువకులు అన్ని రంగాల్లో చురుగ్గా పాల్గొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలియజేశారు. బాపట్ల నియోజకవర్గంలో యువకులకు ఎప్పుడు జనసేన నాయకులమైన తాము ఎప్పుడూ అండగా ఉంటూ తమ వంతు సాయాన్ని నియోజకవర్గ ప్రజలకు చేస్తూనే ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిరిపిల్లి.నాగరాజు, గోసల యేసు రాజు,గరికిన అనిల్, గరికిన షాలెం రాజు,పెర్ల కృపా భాస్కర్, పీక్కి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు శుభ్రం చేయడమైనది

**దొనకొండ డిసెంబర్ 21 పెన్ పవర్**

మండలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొనబడిన టువంటి ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమమును గౌరవం ప్రకాశం జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశంల మేరకు దొనకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు ఆదేశాల మేరకు మరియు దొనకొండ మండల విస్తరణ అధికారి వారి సూచనల మేరకు దొనకొండ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాల యాలు శుభ్రం చేయడమైనది ఈ కార్యక్రమంలో దొనకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం శ్రీదేవి మండల విస్తరణ అధికారి శ్రీ షేక్ ఆదామ్ షఫీ మరియు పంచాయతీ కార్యదర్శి పోట్ల కృష్ణమూర్తి, మన్నె శ్రీనివాస రావు పారిశుధ్య సిబ్బంది పాల్గొనిరి.



# క్రీస్తు బోధనలు ఆచరణీయం

## చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య











**వేటపాలెం, డిసెంబర్ 21,పెన్ పవర్**

క్రీస్తు బోధనలు ఆచర ణీయమని, చీరాల శాసన స భ్యులు మద్దులూరి మాలకొండ య్య అన్నారు. వేటపాలెం వె లుగు సిబ్బంది ఆధ్వర్యంలో, వెలుగు కార్యాలయంలో, సెమీ క్రిస్మస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, గౌరవ అతిధిగా తహసీల్దార్ పార్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండ య్య మాట్లాడుతూ, క్రీస్తు బోధనలు ఆచరణీయమని, క్రీస్తు మార్గం అనుసరణీయ మని, ప్రతి ఒక్కరూ జాలి, దయ, ప్రేమ కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో వెలు గు ఎపియం అంజిబాబు, వె లుగు ఆఫీస్ సిబ్బంది, తెలు గుదేశం నాయకులు దోగిపర్తి బాలకృష్ణ, జాగాబత్తుని పోతు రాజు, ఉమ్మిటి శంకర్, పల్లపోలు శ్రీనివాసరావు, వేటపా లెం తెలుగుదేశం, బిజెపి, జన సేన పార్టీల కూటమి నాయకు లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి నుండి విముక్తి కోసం ధ్యానం ఎంతో అవసరం..

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ..





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 21**

ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ మెడిటేషన్ డే శనివారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ విచ్చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిరోజు ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని గురవుతున్నారని, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ధ్యానం ఎంతో మేలు చేస్తుందని, ధ్యానం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వానికి సహకరిస్తుందని, రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గించడంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించే ధ్యానం ప్రాధాన్యమన్నారు. . ధ్యానం ఆవశ్యకతను గుర్తించి ఐక్య రాజ్య సమితి లో వరల్డ్ మెడిటేషన్ డే డిసెంబరు 21న జరుపుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ధ్యానం ద్వారా మన మైండ్ కు వచ్చే బలం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. రామచంద్రా మెడిటేషన్ సెంటర్ ఇంచార్జ్ మానం మల్లేశ్వరి మాట్లాడుత్మూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆందోళన నుండి బయట పడవేసే సంకల్పమే ధ్యానం అని తెలిపారు. విద్యార్థులు ధ్యానం చేయుట వలన ఏకాగ్రత, జ్ఞాపకశక్తి ఒత్తిడి నుండి బయటపడగలుగుతారని అన్నారు. ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని తమ జీవితంలో భాగం చేసుకోవాలని, ప్రతిరోజు కనీసం 20 నిమిషాలు ధ్యానం చేయడం మన ఆరోగ్యానికి, మానసిక శాంతికి ఎంతో అవసరమన్నారు.. విద్యార్థులు ధ్యానం చేయటం వలన జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని అలాగే పరీక్షల సమయంలో ఎక్కువ ఉత్తీర్ణత సాధించడానికి ధ్యానం ఎంతో దోహదపడుతుందని అన్నారు.. విద్యార్థులు సెల్ ఫోన్లు చూడకుండా ధ్యానంపై శ్రద్ధ పెడితే భవిష్యత్తులో ఉన్నతమైన విద్యార్థులుగా చరిత్రలో నిలిచిపోతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఐ. హరిత, మురళి, దివ్య దర్శన్, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అల్లినగరంలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదినోత్సవ వేడుకలు





**కొమరో లు పెన్ పవర్ డిసెంబర్ 21**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదినోత్సవ వేడుకలను కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు.శనివారం ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్ జగన్ జన్మదినోత్సవ వేడుకల కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు, వైసీపీ నేతలు బంగారు విశ్వరూపం ,గోల్కొండ అబ్దుల్ సుభాన్.చాంద్ బాషా, సత్తార్ , నాయబ్ రసూల్, రహంతుల్లా గఫూర్ , ఉప సర్పంచ్ పోతుగంటి మాబు, ఎంపీటీసీ సభ్యులు జాజం వెంకటరమణ ,తదితరులు కేక్ కట్ చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆ సందర్భంగా ఆ గ్రామంలో వైసీపీ కార్యకర్తల కోలాహలం నెలకొన్నది. అభిమాన జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు ఆ గ్రామంతో పాటు పరిసర గ్రామాల చెందిన వైసీపీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. జై జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయటంతో ఆ ప్రాంతమంతా జై జగన్ నినాదాలతో మార్మ్రో రోగింది. రాష్ట్ర అభివృద్ధి ,సంక్షేమం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని అంటూ మరోసారి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, రాష్ట్ర ప్రజలందరూ కూడా ఆ శుభదినం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమ తండ్రి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను అమలు చేస్తూ ఆయన ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన పాలించిన ఐదేళ్లు స్వర్ణ యుగాన్ని తలపించిందని పేర్కొన్నారు ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి రాష్ట్రంలో మళ్లీ వైసిపి ప్రభుత్వం ఏర్పడేందుకు ఆమంతా కలిసికట్టుగా కృషి చేస్తామని నేతలు కార్యకర్తలు తెలిపారు. ఆ కార్యక్రమంలో వైసీపీ అభిమానులు గోల్కొండ రసూల్, జిలాని ,జీ రసూల్ తోపాటు అల్లినగరం పంచాయతీలోని వైసీపీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

### ఉత్సాహంగా పాల్గొన్న కార్యకర్తలు అభిమానులు.

**పెన్ పవర్ కంభం డిసెంబర్ 21**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వైయస్సార్ పార్టీకి చెందిన నాయకులు జగన్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం కాపు వీధి అభిమానులు కార్యకర్తలు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలుపరిచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని చెప్పారు. మళ్లీ వైయస్ జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరగటం ఖాయమని వారు స్పష్టం చేశారు .అనంతరం జగన్ జిందాబాద్, జై జగన్ అంటూ వైయస్సార్ నాయకులు కార్యకర్తల నినాదాలు ఆ ప్రాంతంలో మార్మోగాయి అలాగే జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు . అంతకుముందు మొహిద్దిన్ పురం లో గిద్దలూరు వైసిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన కొండా శివ శంకర్ రెడ్డి మద్దా రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 53 కేజీల కేకును కట్ చేశారు. అనంతరం భోజనాలు అభిమానులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నెమిలి దీన్నే చెన్నారెడ్డి మండల వైసిపి అధ్యక్షులు గొంగటి చెన్నారెడ్డి అల్లపురెడ్డి రఘునాథరెడ్డి కర్ణ రాకేష్ రెడ్డి వార్డు సభ్యులు ఇబ్రహీం మాజీ సర్పంచ్ రామసుబ్బారెడ్డి పాప తిరుపతిరెడ్డి శివరామిరెడ్డి ఎలాగున్నాది రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వైయస్సార్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 54 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

### – పంపిణీ చేసిన ఎమ్మెల్యే జనార్ధన్

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 21**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన రూ. 54 లక్షల ఆర్థిక సహాయం చెక్కులను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు బాధితులకు పంపిణీ చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రిత్యా ఆసుపత్రుల్లో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్దిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్దిదారులకు కొంత మేర ఆర్దిక సహాయం మంజురుచేయడం జరుగుతోందని, అందులో భాగముగా ఒంగోలు నియోజకవర్గంలో 21 మందికి 54 లక్షల ఆర్దిక సహాయం చెక్కుల రూపంలో లబ్దిదారులకు పంపిణి చేయడం జరిగినది తెలియజేశారు.

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు

**పొన్నలూరు పెన్ పవర్ డిసెంబర్ 21**

మండలంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించారు. మండల కేంద్రమైన పొన్నలురు బస్టాండ్ సెంటర్ వద్ద వున్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లార్పించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు కేకు ను కట్ చేశారు. అనంతరం పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జడ్పిటీసి బెజవాడ వెంకటేశ్వర్లు మండల పార్టీ అధ్యక్షులు పల్లపోలు బాలకోటి రెడ్డి మాజీ అధ్యక్షులు పల్నాటి వెంకటేశ్వర్లు పిల్లి తిరుపతి రెడ్డి గడ్డం మాల్యాద్రి గొల్లపూడి వెంకట రమణయ్య మల్లిఖార్జున రెడ్డి తిరుపాల్ రెడ్డి మండలంలోని పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా జననేత జగనన్న జన్మదిన వేడుకలు






**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 22**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పామూరు పట్టణంలోని స్థానిక వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం నందు శనివారం ఘనంగా ఈ సందర్భంగా గంగసాని లక్ష్మి చేతుల మీదగా కేక్ కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ షైక్ చాంద్ బాషా, యూత్ నాయకులు షైక్ గయాజ్, ఎస్టీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు,బోట్లగూడూరు ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, ఎంపీటీసీ షైక్ అబ్దుల్,సర్పంచ్ మోరబోయిన రాధాకృష్ణ,ఎంపీటీసీ పిరికిటి వెంకటనారాయణ, సర్పంచ్ పైడాల వెంకటరెడ్డి, తుపాకుల అంజి రెడ్డి , ఇర్రి వినోద్ రెడ్డి, సిహెచ్. రమణయ్య, వేముల గురుస్వామి, కోడూరు రామసుబ్బారెడ్డి,మితికాల బాలకృష్ణ, బారా షరీఫ్,ఈనాడు హాజీ, రసూల్ ఖాన్, కోటపాటి మాలకొండయ్య, దేవిరెడ్డి జనార్దన్ రెడ్డి, కేతు రమణారెడ్డి, గోవిందు కొండారెడ్డి,చెనికల వెంగళరావు,ఉపసర్పంచ్ ఇల్లూరి కొండమ్మ, మహిళా నాయకురాలు గయకవాడ సుహాసిని,పోలు మల్లికార్జున రెడ్డి,ఉడుమల ఆదినారాయణ రెడ్డి, బి వి రెడ్డి, రాగిపిండి సత్యంరెడ్డి, సైకం నారాయణ రెడ్డి, ఉడుముల కృష్ణారెడ్డి, అంద్రా చిన్న, బెజవాడ సురేష్,మూలేపల్లి బాల సిద్దయ్య, వి.రంగారెడ్డి,గడ్డం వెంకట నారాయణ రెడ్డి , వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు




**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 21**

పొదిలిలో శనివారం నాడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి వైయస్సార్ పార్టీకి చెందిన నాయకులు జగన్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి నాయకులు అన్నా రాంబాబు పొదిలి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం అన్న రాంబాబు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలుపరిచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని చెప్పారు ప్రస్తుత తెలుగుదేశం పాలన గురించి ప్రజలకు తెలుస్తుందని, మళ్లీ వైయస్ జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరగటం ఖాయమని ఆయన స్పష్టం చేశారు అనంతరం జగన్ జిందాబాద్, జై జగన్ అంటూ వైయస్సార్ నాయకులు కార్యకర్తల నినాదాలు ఆ ప్రాంతంలో మార్మోగాయి అలాగే జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు కోవెలకుంట్ల నరసింహ రావు, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, సీసీకేఆర్ శ్రీనివాసరెడ్డి, షేక్ నాయబ్ రసూల్, ఉడుముల పిచ్చిరెడ్డి, షేక్ నూర్జహాన్ బేగం, ఎస్ గౌసియా బేగం, దోర్నాల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## పొదిలిలో ఉడుముల ఆధ్వర్యంలో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 21**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిగాయి పొదిలిలోని మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి స్వగృహంలో జగన్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా జగన్ బర్తడే కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల పరిషత్ అధ్యక్షులు మురళీకృష్ణ, కొనకనమిట్ల మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి, విద్యార్థి విభాగపు జిల్లా కార్యదర్శి ఏలూరు సంజీవరెడ్డి, గోరే వెంకటేశ్వర్లు రెడ్డి, ఉడుముల నరేంద్ర రెడ్డి, ఏలూరి శేషి రెడ్డి, ఎస్ మహేష్ రెడ్డి, పి సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, ఎస్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్ర ట్రాక్టర్ బోల్తా.. తప్పిన పెను ప్రమాదం...

**వలేటివారిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 21**

కట్టెల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ వలేటివారిపాలెం ప్రధాన సెంటర్ లో లింగసముద్రం వెళ్లే రోడ్డుపై శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బోల్తా పడింది. డాక్టర్ బోల్తా పడిన సమయంలో అక్కడ ఎలాంటి వాహనాలు, ప్రజలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రజలు చెబుతున్నారు. లింగసముద్రం వైపు నుంచి వలేటివారిపాలెం వస్తున్న టాక్టర్ అక్కడ రోడ్డుపై ఉన్న గుంతలోకి దిగడంతో టాక్టర్ ఒక్కసారిగా ఒరిగిపోయింది. దీంతో ట్రాక్టర్లో ఉన్న కట్టెలన్నీ రోడ్డు మీదకు వచ్చాయి. దీంతో లింగ సముద్రం వైపు వెళ్ళే వాహనాలు కొంత సేపు ఆగి పోయాయి. దీంతో కొంత సేపు ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. ట్రాక్టర్ బోల్తా పడటానికి గల ప్రధాన కారణం రోడ్డుపై ఉన్న గుంతలేనని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కనీసం రోడ్డుపై మట్టి పోసి గుంతలు పూడ్చాలని కోరుతున్నారు.




## నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 21**

మంత్రి అలగాని సత్యప్రసాద్ , ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు సలహామేరకు శనివారం నెల్లూరు లోని జిల్లా కలెక్టర్ ఆనందం కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని కందుకూరు అభివృద్ధి మండలి శివరాం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు కందుకూరు తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో పెట్రోల్ బంక్ పెట్టవద్దు అని కలెక్టర్ ను కోరారు. రాళ్లపాడు ప్రాజెక్ట్ లో వాటర్ లిఫ్టింగ్ కోసం జెట్ పంప్ మోటార్స్ 50 హార్స్ పవర్ పెట్టమని కోరారు. చుక్కల భూములకు 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి యాజమాన్యం హక్కులు కల్పించాలని కోరారు. ప్రకాశం కాలనీ అసైన్మెంట్ భూములకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కందుకూరు అది ఆంధ్ర కాలనీ ఎస్సి కార్పొరేషన్ భూముల కు అమ్ముకునే హక్కులు ఇవ్వాలని ఆయనకు వివరించి విన్నవించగా స్పందించిన కలెక్టర్ అప్పటికప్పుడు సంభంధిత అధికారులతో మాట్లా డి సమస్యల పరిక్షారానికి చాలా సమయాన్ని కేటాయించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు అభివృద్ధి మండలి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, ఉపాధ్యక్షులు పాలేటి కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పొడపాటి శ్రీనివాసులు, తోకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు








**పెద్ద దోర్నాల, పెన్ పవర్ డిసెంబర్ 21**

పట్టణంలోని స్థానిక నటరాజ్ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి వైయస్సార్ పార్టీకి చెందిన నాయకులు జగన్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంచ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలుపరిచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని చెప్పారు ప్రస్తుత తెలుగుదేశం పాలన గురించి ప్రజలకు తెలుస్తుందని, మళ్లీ వైయస్ జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరగటం ఖాయమని ఆయన స్పష్టం చేశారుఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంకేమం, అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి కలకాలం వర్ధిల్లాలని, మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. గత ఇదేండ్ల కాలంలో ఎంతోమందికి సంక్షేమకార్యక్రమలు అందించి ప్రజా హృదయాల్లో స్థానం పొందారని , అట్లే అమ్మవడి , రైతు భరోసా లాంటి ఎన్నోకార్యక్రంమాలను ప్రవేశపెట్టిన ఘనత జగనన్నదే నన్నారు, అనంతరం జగన్ జిందాబాద్ జై జగన్ అంటూ వైఎస్ఆర్ పార్టీ నినాదాలు చేశారు అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.స్థానిక ప్రభుత్వ ప్రాథమిక డాక్టర్ కందుల శ్రీనివాసరెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయ కులు రోగులకు బెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూదేకుల రసూల్ మాజీ సర్పంచి లింగారెడ్డి .చంద్రకాంత్ నాయక్. అల్లు రాంభూపాల్ రెడ్డి. వి. కాశిరెడ్డి. డి. కృష్ణారెడ్డి .ఒంటేరు నాగేశ్వ రరావు. వి వెంకటేశ్వర్ రెడ్డి. ఎం రమణయ్య .గుండారెడ్డి రమణారెడ్డి. ఎం వెంకటేశ్వర్లు. వై మల్లారెడ్డి. దూదేకుల కాసిం వలి. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు





**పెన్‌పవర్, కంభం డిసెంబర్ 21**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కంభం లో ఘనంగా నిర్వహించారు .అల్లపురెడ్డి రఘునాథరెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. జగన్ బర్త్ డే సందర్భంగా పిల్లలు పెద్దలు అంతా కేక్ కట్ చేసి తమ ప్రియతమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు అందించారు. జగనన్న అభిమానులు శ్రేయోభిలాషులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పలువురు ఆకాంక్షించారు .అనంతరం వైసిపి నాయకులు అభిమాని అల్లపురెడ్డి రఘునాథరెడ్డి కుమారుడు తన్షిక్ రెడ్డి బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గొంగటి చెన్నారెడ్డి శీలం రామ సత్యనారాయణ రెడ్డి చేగిరెడ్డి పోతిరెడ్డి కర్ణ రాకేష్ రెడ్డి పాపా రమణారెడ్డి శివరాం రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 21**

డి 3 సెక్షన్ పరిధిలో ఏపీ ట్రాన్స్ కో వారి 132 కె వి ఒంగోలు - ఇంకొల్లు ఓవర్ హెడ్ లైన్ తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డి.ఈ.ఈ కే. పాండురంగారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం ఉదయం 7 గం నుండి మధ్యాహ్నం 2 గం వరకు కర్నూలు రోడ్డు, ఎన్ జి ఓ కాలని,చంద్రయ్య నగర్,పాల బజార్, జయప్రకాష్ కాలని, నాగేంద్ర నగర్ , వేంకటేశ్వర కాలనీ, వుడ్ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తుల కారణం వలన విద్యుత్తు సరఫరా అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగా రావు తెలియజేసినారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించవలెనని కోరారు.

## పొదిలిలో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు





**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 21**

పొదిలిలో శనివారం నాడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి వైయస్సార్ పార్టీకి చెందిన నాయకులు జగన్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి నాయకులు అన్నా రాంబాబు పొదిలి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం అన్న రాంబాబు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలుపరిచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని చెప్పారు ప్రస్తుత తెలుగుదేశం పాలన గురించి ప్రజలకు తెలుస్తుందని, మళ్లీ వైయస్ జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరగటం ఖాయమని ఆయన స్పష్టం చేశారు అనంతరం జగన్ జిందాబాద్, జై జగన్ అంటూ వైయస్సార్ నాయకులు కార్యకర్తల నినాదాలు ఆ ప్రాంతంలో మార్మోగాయి అలాగే జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు కోవెలకుంట్ల నరసింహ రావు, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, సీసీకేఆర్ శ్రీనివాసరెడ్డి, షేక్ నాయబ్ రసూల్, ఉడుముల పిచ్చిరెడ్డి, షేక్ నూర్జహాన్ బేగం, ఎస్ గౌసియా బేగం, దోర్నాల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## పొదిలిలో ఉడుముల ఆధ్వర్యంలో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 21**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిగాయి పొదిలిలోని మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి స్వగృహంలో జగన్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా జగన్ బర్తడే కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల పరిషత్ అధ్యక్షులు మురళీకృష్ణ, కొనకనమిట్ల మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి, విద్యార్థి విభాగపు జిల్లా కార్యదర్శి ఏలూరు సంజీవరెడ్డి, గోరే వెంకటేశ్వర్లు రెడ్డి, ఉడుముల నరేంద్ర రెడ్డి, ఏలూరి శేషి రెడ్డి, ఎస్ మహేష్ రెడ్డి, పి సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, ఎస్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్ర ట్రాక్టర్ బోల్తా.. తప్పిన పెను ప్రమాదం...

**వలేటివారిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 21**

కట్టెల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ వలేటివారిపాలెం ప్రధాన సెంటర్ లో లింగసముద్రం వెళ్లే రోడ్డుపై శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బోల్తా పడింది. డాక్టర్ బోల్తా పడిన సమయంలో అక్కడ ఎలాంటి వాహనాలు, ప్రజలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రజలు చెబుతున్నారు. లింగసముద్రం వైపు నుంచి వలేటివారిపాలెం వస్తున్న టాక్టర్ అక్కడ రోడ్డుపై ఉన్న గుంతలోకి దిగడంతో టాక్టర్ ఒక్కసారిగా ఒరిగిపోయింది. దీంతో ట్రాక్టర్లో ఉన్న కట్టెలన్నీ రోడ్డు మీదకు వచ్చాయి. దీంతో లింగ సముద్రం వైపు వెళ్ళే వాహనాలు కొంత సేపు ఆగి పోయాయి. దీంతో కొంత సేపు ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. ట్రాక్టర్ బోల్తా పడటానికి గల ప్రధాన కారణం రోడ్డుపై ఉన్న గుంతలేనని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కనీసం రోడ్డుపై మట్టి పోసి గుంతలు పూడ్చాలని కోరుతున్నారు.





# ఘనంగా జననేత జగనన్న జన్మదిన వేడుకలు









**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 22**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పామూరు పట్టణంలోని స్థానిక వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం నందు శనివారం ఘనంగా ఈ సందర్భంగా గంగసాని లక్ష్మి చేతుల మీదగా కేక్ కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ షైక్ చాంద్ బాషా, యూత్ నాయకులు షైక్ గయాజ్, ఎస్టీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు,బోట్లగూడూరు ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, ఎంపీటీసీ షైక్ అబ్దుల్,సర్పంచ్ మోరబోయిన రాధాకృష్ణ,ఎంపీటీసీ పిరికిటి వెంకటనారాయణ, సర్పంచ్ పైడాల వెంకటరెడ్డి, తుపాకుల అంజి రెడ్డి , ఇర్రి వినోద్ రెడ్డి, సిహెచ్. రమణయ్య, వేముల గురుస్వామి, కోడూరు రామసుబ్బారెడ్డి,మితికాల బాలకృష్ణ, బారా షరీఫ్,ఈనాడు హాజీ, రసూల్ ఖాన్, కోటపాటి మాలకొండయ్య, దేవిరెడ్డి జనార్దన్ రెడ్డి, కేతు రమణారెడ్డి, గోవిందు కొండారెడ్డి,చెనికల వెంగళరావు,ఉపసర్పంచ్ ఇల్లూరి కొండమ్మ, మహిళా నాయకురాలు గయకవాడ సుహాసిని,పోలు మల్లికార్జున రెడ్డి,ఉడుమల ఆదినారాయణ రెడ్డి, బి వి రెడ్డి, రాగిపిండి సత్యంరెడ్డి, సైకం నారాయణ రెడ్డి, ఉడుముల కృష్ణారెడ్డి, అంద్రా చిన్న, బెజవాడ సురేష్,మూలేపల్లి బాల సిద్దయ్య, వి.రంగారెడ్డి,గడ్డం వెంకట నారాయణ రెడ్డి , వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 21**

మంత్రి అలగాని సత్యప్రసాద్ , ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు సలహామేరకు శనివారం నెల్లూరు లోని జిల్లా కలెక్టర్ ఆనందం కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని కందుకూరు అభివృద్ధి మండలి శివరాం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు కందుకూరు తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో పెట్రోల్ బంక్ పెట్టవద్దు అని కలెక్టర్ ను కోరారు. రాళ్లపాడు ప్రాజెక్ట్ లో వాటర్ లిఫ్టింగ్ కోసం జెట్ పంప్ మోటార్స్ 50 హార్స్ పవర్ పెట్టమని కోరారు. చుక్కల భూములకు 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి యాజమాన్యం హక్కులు కల్పించాలని కోరారు. ప్రకాశం కాలనీ అసైన్మెంట్ భూములకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కందుకూరు అది ఆంధ్ర కాలనీ ఎస్సి కార్పొరేషన్ భూముల కు అమ్ముకునే హక్కులు ఇవ్వాలని ఆయనకు వివరించి విన్నవించగా స్పందించిన కలెక్టర్ అప్పటికప్పుడు సంభంధిత అధికారులతో మాట్లా డి సమస్యల పరిక్షారానికి చాలా సమయాన్ని కేటాయించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు అభివృద్ధి మండలి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, ఉపాధ్యక్షులు పాలేటి కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పొడపాటి శ్రీనివాసులు, తోకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు













**పెద్ద దోర్నాల, పెన్ పవర్ డిసెంబర్ 21**

పట్టణంలోని స్థానిక నటరాజ్ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి వైయస్సార్ పార్టీకి చెందిన నాయకులు జగన్ పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంచ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలుపరిచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని చెప్పారు ప్రస్తుత తెలుగుదేశం పాలన గురించి ప్రజలకు తెలుస్తుందని, మళ్లీ వైయస్ జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరగటం ఖాయమని ఆయన స్పష్టం చేశారుఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంకేమం, అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి కలకాలం వర్ధిల్లాలని, మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. గత ఇదేండ్ల కాలంలో ఎంతోమందికి సంక్షేమకార్యక్రమలు అందించి ప్రజా హృదయాల్లో స్థానం పొందారని , అట్లే అమ్మవడి , రైతు భరోసా లాంటి ఎన్నోకార్యక్రంమాలను ప్రవేశపెట్టిన ఘనత జగనన్నదే నన్నారు, అనంతరం జగన్ జిందాబాద్ జై జగన్ అంటూ వైఎస్ఆర్ పార్టీ నినాదాలు చేశారు అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.స్థానిక ప్రభుత్వ ప్రాథమిక డాక్టర్ కందుల శ్రీనివాసరెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయ కులు రోగులకు బెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూదేకుల రసూల్ మాజీ సర్పంచి లింగారెడ్డి .చంద్రకాంత్ నాయక్. అల్లు రాంభూపాల్ రెడ్డి. వి. కాశిరెడ్డి. డి. కృష్ణారెడ్డి .ఒంటేరు నాగేశ్వ రరావు. వి వెంకటేశ్వర్ రెడ్డి. ఎం రమణయ్య .గుండారెడ్డి రమణారెడ్డి. ఎం వెంకటేశ్వర్లు. వై మల్లారెడ్డి. దూదేకుల కాసిం వలి. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు







**పెన్‌పవర్, కంభం డిసెంబర్ 21**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కంభం లో ఘనంగా నిర్వహించారు .అల్లపురెడ్డి రఘునాథరెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. జగన్ బర్త్ డే సందర్భంగా పిల్లలు పెద్దలు అంతా కేక్ కట్ చేసి తమ ప్రియతమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు అందించారు. జగనన్న అభిమానులు శ్రేయోభిలాషులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పలువురు ఆకాంక్షించారు .అనంతరం వైసిపి నాయకులు అభిమాని అల్లపురెడ్డి రఘునాథరెడ్డి కుమారుడు తన్షిక్ రెడ్డి బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గొంగటి చెన్నారెడ్డి శీలం రామ సత్యనారాయణ రెడ్డి చేగిరెడ్డి పోతిరెడ్డి కర్ణ రాకేష్ రెడ్డి పాపా రమణారెడ్డి శివరాం రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 21**

డి 3 సెక్షన్ పరిధిలో ఏపీ ట్రాన్స్ కో వారి 132 కె వి ఒంగోలు – ఇంకొల్లు ఓవర్ హెడ్ లైన్ తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డి.ఈ.ఈ కే. పాండురంగారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం ఉదయం 7 గం నుండి మధ్యాహ్నం 2 గం వరకు కర్నూలు రోడ్డు, ఎన్ జి ఓ కాలని,చంద్రయ్య నగర్,పాల బజార్, జయప్రకాష్ కాలని, నాగేంద్ర నగర్ , వేంకటేశ్వర కాలనీ, వుడ్ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తుల కారణం వలన విద్యుత్తు సరఫరా అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగా రావు తెలియజేసినారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించవలెనని కోరారు.